# అభివృద్ధి శాఖల కార్యక్రమాలలో

# మండల పరిషత్ పాత్ర


ప్రణాళిక మరియు పరిపాలన వికేంద్రీకరణ కేంద్రం

**ఎ.ఎం.ఆర్. - ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమి**

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము)

రాజేంద్రనగర్, హైదరాబాద్ – 500 030

# విషయసూచిక

| క్ర.సం. | అంశము | పేజి. నెం. |
|---|---|---|
| 1. | వ్యవసాయాభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర | 1 |
| 2. | పశు సంవర్ధన, పాడి పరిశ్రమ మరియు కోళ్ళ పెంపకములో– మండల పరిషత్ పాత్ర | 6 |
| 3. | మత్స్య పరిశ్రమలో మండల పరిషత్ పాత్ర | 10 |
| 4. | త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం–మండల పరిషత్ పాత్ర | 13 |
| 5. | గ్రామీణాభివృద్ధి – మండల పరిషత్ పాత్ర | 15 |
| 6. | ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో మండల పరిషత్ పాత్ర | 18 |
| 7. | ఆరోగ్యము మరియు పారిశుద్ధ్యం – మండల పరిషత్ పాత్ర | 20 |
| 8. | హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ | 23 |
| 9. | స్త్రీ మరియు శిశు అభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర | 26 |
| 10. | యస్.సి/యస్.టి వర్గాల సంక్షేమంలో మండల పరిషత్ పాత్ర | 31 |
| 11. | వెనుకబడిన తరగతుల సంక్షేమములో – మండల పరిషత్ పాత్ర | 38 |
| 12. | వికలాంగుల సంక్షేమం – మండల పరిషత్ పాత్ర | 41 |
| 13. | ప్రజాపంపిణీ వ్యవస్థ | 43 |
| 14. | మండల పరిషత్ నిర్వహణలో – యం.పి.టి.సి సభ్యులు చేయదగిన/చేయకూడని విధులు (DOs & DON'Ts) | 49 |

# 1. వ్యవసాయాభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర

## 1. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడము:-

- గ్రామ పంచాయితీలు తయారు చేసిన కార్యాచరణ ప్రణాళికల ఆధారంగా మండల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడము, మండల పరిషత్ ఆమోదించిన ప్రణాళిక జిల్లా పరిషత్‌నకు సమర్పించడము. కార్యాచరణ ప్రణాళిక అమలు పర్యవేక్షించడము.
- మట్టి నమూనాల సేకరణ వారోత్సవాలు నిర్వహించుట. మట్టి నమూనాలను పరీక్షా కేంద్రాలకు పంపించే చర్యలను పర్యవేక్షించడము. పరీక్షా ఫలితాలను రైతులకు తెలియపర్చడానికి, పోషకాహారాల అవసరం ప్రకారం ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడాన్ని పర్యవేక్షించడము, వ్యవసాయ శాఖ అధికారులు తీసుకొనే చర్యలను సమీక్షించడము.
- సకాలంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఋణ సదుపాయం కల్పించడములో సహాయపడటం, సర్టిఫైడ్ విత్తనాలు మరియు ఇతర పెట్టుబడులు (ఇన్‌పుట్సు) సరఫరా, పంపిణీ గురించి వ్యవసాయ శాఖ అధికారులు చేపట్టే చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించడము.
- రైతు సంఘాలకు ఫౌండేషను విత్తనాలు చిరు సంచులలో సరఫరా చేసి విత్తన క్షేత్రాలను ఏర్పాటు చేయడములో వ్యవసాయ అధికారి చర్యలను సమీక్షించడము.
- వ్యవసాయ దారులకు ఉపయోగపడే పనిముట్లు, సస్యరక్షణ పరికరాల పంపిణీ పర్యవేక్షణ.

మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించుటలో భాగంగా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ (Sprinklars) పంపిణీకి గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపికచేసి వ్యవసాయశాఖ ఆమోదానికి పంపడం.

- భూమి, నీరు సంరక్షణ కొరకు చేపడుతున్న వివిధ పథకాలను ఏకీకృతపరచి అమలు చేయడములో వ్యవసాయ శాఖ చేపడుతున్న చర్యలను సమీక్షించుట.
- పంటల మార్పిడి ప్రోత్సహించడము, రైతులకు అవసరమయ్యే విత్తనాలు సరఫరా చేయడములో వ్యవసాయ శాఖ కృషి పర్యవేక్షించడము.
- ఉద్యానవన పంటలు పండించడానికి ప్రతిపాదనలు వ్యవసాయ అధికారి ద్వారా తయారు చేయించి డిప్యూటీ డైరెక్టరు ఉద్యానవన శాఖ మరియు జిల్లా పరిషత్‌లకు పంపించుట.
- మండల స్థాయిలో పంటల దిగుబడులలో రైతులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడము.
- రైతు శిక్షణ కేంద్రాలకు వ్యవసాయ అధికారి సహకారంతో రైతులను శిక్షణ నిమిత్తం ఎంపికచేసి పంపించడము.
- వ్యవసాయ శాఖ సహకారంతో గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు (పొలంబడి) ఏర్పాటు చేయించడము, నిర్వహించడము.
- కిసాన్ మేళాలను మండల స్థాయిలో ఏర్పాటు చేయడానికి వ్యవసాయ శాఖతో కలసి కృషిచేయడము.
- నీటి వనరుల సద్వినియోగము, నిర్వహణ, సమర్థ నీటివినియోగ పద్ధతుల గురించి శిక్షణలు ఏర్పాటు చేయించడము.
- కల్తీలు లేని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు పంపిణీ కొరకు వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు సమీక్షించడము.

- గ్రామ పంచాయితీల ద్వారా నిర్వహించబడే భూమి, నీరు రక్షణ కార్యక్రమాలను పర్యవేక్షించడము, వ్యవసాయ సిబ్బంది నిర్వహించే కార్యక్రమాలను సమీక్షించడము.

**2. <u>పెట్టుబడుల (ఇన్‌పుట్సు) అంచనాలు, పంపిణీ:-</u>**

- గ్రామ పంచాయితీల సహకారముతో మండల పరిషత్ విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల అవసరాలను అంచనావేసి వ్యవసాయ శాఖ ద్వారా అట్టి పెట్టుబడులను (ఇన్‌పుట్సు) సమీకరించడము, ఏర్పాటు చేయడము.
- సకాలంలో అవసరమైన పెట్టుబడుల లభ్యత ధృవీకరించుకొని గ్రామ పంచాయితీల ద్వారా పంపిణీకి చర్యలు తీసుకోవాలి.
- ఇన్‌పుట్సు నిలువచేయడానికి, రవాణాకు తగిన ఏర్పాట్లు చేసి వాటి పంపిణీ నిశితంగా పర్యవేక్షించాలి.
- తగినన్ని విత్తనాలు, ఎరువుల నమూనాలు వ్యవసాయ శాఖ అధికారులు సకాలంలో సేకరించి నాణ్యతా పరిశీలన కొరకు పరీక్షా కేంద్రాలకు పంపే చర్యలను, మరియూ పరీక్షా ఫలితాలపైన వ్యవసాయ శాఖ చేపట్టిన తదుపరి చర్యలు సమీక్షించుట.
- విత్తన అభివృద్ధి గ్రామాలను ఏర్పాటు చేయడము వ్యవసాయ అధికారి చేపట్టిన చర్యలు సమీక్షించడము.
- ఉత్పత్తిని ప్రోత్సహించడము, సేంద్రియ ఎరువులను, పచ్చిరొట్ట ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడము.

**3. <u>రైతులకు ఋణ సౌకర్యము ఏర్పాటు చేయడము:-</u>**

- కావలసిన ఋణ సౌకర్యం అంచనా వేయడములో వ్యవసాయ శాఖ వారికి సహకరించడము.

- ఋణ సౌకర్యం కల్పించే సంస్థల నుండి సకాలంలో ఋణ సదుపాయం ఏర్పాటు చేయించడము మరియు వ్యవసాయ శాఖ తీసుకొనే చర్యలు పర్యవేక్షించడం మరియు సమీక్షించడము.
- ఋణ సౌకర్యం పర్యవేక్షించడము.

## 4. విస్తరణ కార్యక్రమాలకు తోడ్పాటు:

- పరిశోధన కేంద్రాలు, శిక్షణ మరియు విస్తరణ కార్యక్రమాల మధ్య అనుసంధానము చేయడము
- విస్తరణ సిబ్బంది గ్రామ సందర్శన ప్లాను తయారు చేయించి వారి కార్యక్రమాలను, నిర్వహించిన పని వివరాలను సమీక్షించాలి.
- విస్తరణ సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడము కొరకు రెగ్యులర్‌గా శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలి.
- రైతుల సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి ఇతర కేంద్రాలతో సమన్వయము కలిగి ఉండేలా చర్యలు తీసుకొవాలి.
- రైతులకు, విస్తరణ సిబ్బంది మధ్య మంచి సంబంధాలు మరియు అవగాహన ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.
- శాస్త్రవేత్తలు స్థానిక పంటల సమస్యలను తెలుసుకొని తగిన పరిష్కారాలు సూచించడానికి తగిన విధంగా సహకరించాలి.

## 5. పంట కోతల తరువాత నిర్వహణ:–

- ప్రస్తుతము అందుబాటులో ఉన్న గిడ్డంగుల సమాచారాన్ని రైతులకు అందించడము, అవకాశం ఉన్నచోట్ల గిడ్డంగులను నిర్వహించడము.
- పంటకోతల తరువాత రైతులు చేపట్టవలసిన చర్యలపైన శిక్షణ తరగతులు

నిర్వహించడము కొరకు వ్యవసాయ శాఖ చేపట్టిన చర్యలు సమీక్షించడము

- మార్కెట్లలో పంటల ధరలు, ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోళ్ళు, గిరాకి మొదలగు సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందజేయాలి. చక్కని ప్రచారాన్ని నిర్వహించాలి.

**6. <u>రిస్కు మానేజ్‌మెంటు:</u>**

- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టాలను అంచనావేసి చేపట్టవలసిన సహాయ, పునరావాస కార్యక్రమాల గురించి ప్రభుత్వానికి సిఫారసు చేయడము
- సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించడము
- పంటల నష్టాలకు గురైన రైతులకు పంటల భీమా ద్వారా సహాయపడడానికి కృషి చేయడము.
- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను వ్యవసాయ శాఖ వారి ద్వారా తయారు చేయించి అవసరమయిన ఇన్‌పుట్సు సరఫరా జరుగునట్లు పర్యవేక్షించడము. వ్యవసాయ అధికారితో సమీక్షించడము.

## 2. పశుసంవర్ధన, పాడి పరిశ్రమ మరియు కోళ్ళ పెంపకములో - మండల పరిషత్ పాత్ర

1. <u>పశు గణాభివృద్ధి</u>

- పశు గణాభివృద్ధిలో గ్రామ పంచాయితీలు తయారు చేసిన కార్యాచరణ ప్రణాళికలను క్రోడీకరించడము జిల్లా పరిషత్‌నకు ఆమోదము కొరకు పంపించడము. ఆమోదము పొందిన పథకాలను పశు సంవర్ధన శాఖ ద్వారా అమలు చేయించటము. అమలు చేయుచున్న పథకాలను పర్యవేక్షించడము మండల స్థాయిలో అమలు చేయుచున్న పథకాలు, పశు సంవర్ధక శాఖ అధికారుల కార్యక్రమాలను సమీక్షించడము.
- ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ క్షేత్రాలలో నిర్వహించబడుతున్న బ్రీడింగ్/ రేరింగ్ కార్యక్రమాల పర్యవేక్షణ, సమీక్షలు నిర్వహించడము.

2. <u>పశుగణాభివృద్ధిలో పశు సంవర్ధన శాఖ సేవలు</u>

- పశు సంవర్ధక శాఖ సంస్థల పనితీరు పర్యవేక్షణ మరియు సమీక్షించడము.

3. <u>అంటు వ్యాధులను అరికట్టడము</u>

- పశువులు, గొర్రెలకు అంటు వ్యాధులు రాకుండా ముందుగా టీకాలు వేసే కార్యక్రమాలను పర్యవేక్షించడము, సమీక్షించడము.
- ఈ వ్యాధులు సంభవించినప్పుడు వెంటనే మండల పశు సంవర్ధక అధికారికి తెలియజేసి తగిన వైద్య సేవలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడము. చేపట్టిన చర్యలు పర్యవేక్షించడము, సమీక్షించడము.

4. <u>పశువులకు, గొర్రెలకు ఇతర జంతువులకు ఉపయోగించే మందులు నాణ్యతపై కంట్రోలు</u>

- పశువులు, గొర్రెలు మరియు ఇతర జంతువులకు ఉపయోగించే మందులు,

అవి తినే దాణా నాణ్యతలు కాపాడడానికి తగిన చట్టాలు చేయవలసిన ఆవశ్యకతను ప్రభుత్వము దృష్టికి తీసుకొని రావడానికి చర్యలు తీసుకోవడము.

- ఇందు నిమిత్తం ప్రత్యేక చట్టాలు వచ్చేవరకు ప్రస్తుతము అమలులో ఉన్న చట్టాలు, రూల్సు మేరకు పశు సంవర్థక శాఖ అధికారుల చర్యలను సమీక్షించడము.

**5. ప్రైవేటు పశుగణాభివృద్ధి క్షేత్రాలను నియంత్రించడము**

- జునాటిక్ వ్యాధులను అరికట్టడంలో భాగంగా ప్రైవేటు పశుగణాభివృద్ధి క్షేత్రాలను రూల్సు మేరకు పశు సంవర్థక శాఖ అధికారులు తనిఖీలను, తీసుకున్న తదుపరి చర్యలను సమీక్షించడము.

**6. అమలులో ఉన్న ఈ క్రింది ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షించడము పశు సంవర్థ శాఖ అధికారులతో సమీక్షించడము.**

ఎ) రంగారెడ్డి, మెదక్, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో గాలికుంటు వ్యాధి నివారణ పథకము

బి) బ్యాక్ యార్డ్స్‌లో కోళ్ళ పెంపకము

సి) షెడ్యూల్డు కులాల వారి దూడల ఏలిక పాముల నివారణ

డి) షెడ్యూల్డు తెగల, రైతుల పశువుల వ్యాధులకు గురైన సందర్భంలో అవసరమైన మందుల సరఫరా

ఇ) గర్భోదుత్పత్తి శిభిరాలు, ఏలిక పాముల నివారణ క్యాంపుల నిర్వహణ

ఎఫ్) పశు గ్రాస ఉత్పత్తికి షెడ్యూల్డు కులాల రైతులకు, సన్నకారు, చిన్నకారు రైతులకు పశు గ్రాస విత్తనాల చిరు సంచులు సరఫరా చేయడము.

## 7. పశు గ్రాసాల సాగు

- గ్రామస్థాయిలో గ్రామ పంచాయితీల ద్వారా పశుగ్రాసాల సాగును ప్రోత్సహించి కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయించి, వాటిని మండల స్థాయిలో క్రోడీకరించి జిల్లా పరిషత్‌లకు పంపించుట
- పశు గ్రాసాలు సాగు చేయడానికి ముందుకువచ్చిన లబ్ధిదారుల జాబితాలను క్రోడీకరించడము
- పశు గ్రాస విత్తనాల పంపిణీ, పశుగ్రాస కటింగ్సు సరఫరా, దాణా, మినరల్ మిక్సర్, మరియూ ఛాఫ్ కట్టర్సు పంపిణీ, పర్యవేక్షణ మరియు పశు సంవర్ధక శాఖ అధికారులతో సమీక్షలు
- అనావృష్టి పరిస్థితులలో పశు సంవర్ధక శాఖ నిర్వహించు పశువుల క్యాంపులు పర్యవేక్షించడము
- సామూహిక పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయించడము పర్యవేక్షించడము

## 8. పాడి అభివృద్ధి

- పాలసేకరణకు డైరీ సంస్థలతో అవసరమైన చోట్ల "మిల్క్ రూట్సు" ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడము.
- స్వయం సహాయక సంఘాల ద్వారా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి పశు సంవర్ధక శాఖ అధికారులు, మండల సిబ్బంది ద్వారా చర్యలు తీసుకోవడము.
- వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేస్తున్న పశువులు, గొర్రెలు నాణ్యమైనవిగా ఉండేటట్లు పర్యవేక్షించడము, పశు సంవర్ధక శాఖ అధికారులతో సమీక్షించడము.

## 9. కోళ్ళ అభివృద్ధి

- కోళ్ళ మేత సరఫరాకు పశు సంవర్ధక శాఖ ద్వారా చర్యలు తీసుకోవడము

చేపట్టిన చర్యలు సమీక్షించడము

- వివిధ పథకాల ద్వారా కోళ్ళ పెంపుకు సముదాయాల ఏర్పాటుకు పశు సంవర్ధక శాఖ ద్వారా చర్యలు తీసుకోవడము.
- వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన కోళ్ళ సరఫరాకు పశు సంవర్ధక శాఖ ద్వారా చర్యలు తీసుకోవడము, చేపట్టిన చర్యలు సమీక్షించడము.
- మార్కెట్ సమాచారాన్ని కోళ్ళ పెంపకము దారులకు చేరునట్లు చర్యలు తీసుకోవడము
- పేద వర్గాలకు కోళ్ళ యూనిట్సు సరఫరాకు చర్యలు తీసుకోవడము.

**10. <u>పశుగణాలకు భీమా సౌకర్యము</u>**

- గ్రామ పంచాయితీలు గుర్తించిన లబ్ధిదారుల పశుగణాలకు భీమా సౌకర్యం కొరకు జాబితాను పాలసీలు జారీచేయడానికి జిల్లా పరిషత్‌లకు పంపించుట.

**11. <u>ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయచర్యలు</u>**

- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పశువుల క్యాంపులు ఏర్పాటు చేసి పశువుల మేత సరఫరా, నీరు సరఫరా మొదలగు కార్యక్రమాల పర్యవేక్షణ.

**12. <u>భవనాల నిర్వహణ</u>**

- పశుసంవర్ధక శాఖ భవనాల మరమ్మత్తులు, నిర్వహణ, పర్యవేక్షణ

**13. <u>కబేళాలు</u>**

- కబేళాల ఏర్పాటుకు తగిన సహకారాన్ని అందించడము మరియు కబేళాల తనఖీ.

## 3. మత్స్య పరిశ్రమలో మండల పరిషత్ పాత్ర

### 1. ఇన్‌లాండ్ చేపల అభివృద్ధి

- మత్స్యకారుల శిక్షణకు లబ్ధిదారులను ఎంపిక చేయడము
- మత్స్యకారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడము
- లబ్ధిదారులకు పడవలు, వలలు మరియు ఇతర పరికరాల సరఫరా చేయడము మరియు సహకార సంఘాలకు సహాయపడడము.
- మత్స్యకారుల అభివృద్ధికి అమలు చేయుచున్న కార్యక్రమాలను పర్యవేక్షించము, సమీక్షించడము.

### 2. మెరైన్ చేపల అభివృద్ధి

- రొయ్యల పెంపకము కొరకు మరియు ఉప్పునీటిలో చేపల పెంపకానికి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడము.
- మత్స్యకారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడము
- ఎన్నుకోబడిన లబ్ధిదారులకు, మరియు సహకార సంఘాలకు పడవలను మరియు ఇతర పరికరాల పంపిణీ చేయడము
- మండల స్థాయి కమిటీ ఈ క్రింది సభ్యులతో కూడి ఉంటుంది.

| | | |
|---|---|---|
| మండల పరిషత్ అధ్యక్షులు | – | ఛైర్‌మన్ |
| ఫిషరీస్ డవలప్‌మెంట్ ఆఫీసర్ | – | కన్వీనర్ |
| యం.పి.టి.సి.లు | – | సభ్యులు |
| యం.ఆర్.ఓ | – | సభ్యులు |
| వ్యవసాయ అధికారి | – | సభ్యులు |

పై సభ్యులతో కూడిన మండల స్థాయి కమిటీ రొయ్యల పెంపకము పరిసరాలపైన చూపిస్తున్న ప్రభావాన్ని పరిశీలిస్తూ ఉండాలి. ప్రభుత్వానికి, సంబందిత అధికారులకు రిపోర్టులు పంపించాలి.

- అననుకూల వాతావరణ పరిస్థితులలో మత్స్యకారులు తీసుకోవలసిన జాగ్రత్తలను, రక్షణ పద్దతులపై అవగాహన కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.
- చేపల అమ్మకాలలో, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో మధ్యవర్తులు లేకుండా చేయడము.
- చేపల మార్కెట్లను ఏర్పాటు చేయడము
- విద్య కొనసాగింపు కొరకు బ్రిడ్జి స్కూల్సు ప్రారంభించడము మరియు కొనసాగించడము

**3. మార్కెటింగ్ అభివృద్ధిపర్చడము, మౌలిక సదుపాయాలు కల్పించడము**

- శీతల గిడ్డంగుల నిర్మాణానికి ప్రతిపాదనలు జిల్లా పరిషత్‌నకు పంపించడము
- శీతల గిడ్డంగులను నిర్వహించడము.

**4. ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి**

- అవసరమైన చోట్ల శీతల గిడ్డంగులను ప్రైవేటు యాజమాన్యంతో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుట
- ఈ విధంగా ఏర్పాటయిన శీతల గిడ్డంగులను నిర్వహించుట.
- గ్రామ పంచాయితీలు సిఫారసు చేసిన ప్రైవేటు యాజమాన్యంతో ఏర్పాటుచేయు శీతల గిడ్డంగుల స్థాపనకు జిల్లా పరిషత్‌నకు పంపించుట.

## 5. చేపల ఆహార సెంటర్లు

- చేపల ఆహార సెంటర్లను మరియూ చేపల అమ్మక మొబైలు యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకొనుట.

## 6. చేపలు, రొయ్యల రేట్ల ప్రకటన

- ఫిషరీస్ డవలప్‌మెంటు అధికారి సమర్పించే చేపలు, రొయ్యల రేట్లను ప్రకటించేందుకు చర్యలు తీసుకొనుట.

## 7. మత్స్యకారుల కొరకు సంక్షేమ కార్యక్రమాలు

- లబ్ధిదారుల పేర్లను మంజూరు కొరకు జిల్లా పరిషత్‌నకు పంపించడము
- గుర్తించిన లబ్ధిదారులకు మంజూరయిన యూనిట్లు పంపిణీ చేయడము.
- భీమా పథకాలను పొందవలసినదిగా మత్స్యకారులను ప్రోత్సహించడము.
- మత్స్యకారుల పురుషులు/మహిళలను స్వయం సహాయ గ్రూపులుగా ఏర్పాటుచేయడము.

## 8. ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టాలు అంచనాలు వేయడము

- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మత్స్యకారులకు సంభవించిన నష్టాలు అంచనా వేసి ప్రభుత్వానికి తెలియపర్చి సహాయము మరియు పునరావాస చర్యలను చేపట్టడము.

## 9. విద్య మరియు ఆరోగ్యము

- మత్స్యకారులలో విద్య మరియు ఆరోగ్యము గురించి అవగాహన కల్పించడానికి తగిన చర్యలు తీసుకొనుట.

# 4. త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం - మండల పరిషత్ పాత్ర

## 1. త్రాగు నీరు

### త్రాగునీరు సరఫరా పద్ధతుల అభివృద్ధి:

- ఆర్.డబ్ల్యూ.యస్. శాఖ సాంకేతిక సిబ్బంది ద్వారా మండల త్రాగునీటి పథకాలను తయారు చేయించి పరిపాలన మరియు సాంకేతిక మంజూరు కొరకు జిల్లా పరిషత్‌లకు పంపించుట.
- మండల పరిషత్‌నకు అప్పగించబడిన త్రాగునీటి పథకాలను అమలుపరుచుట.
- నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు నీటి రవాణా చేయడము అవసరమయిన చోట్ల నీటి వనరులను నష్టపరిహారము చెల్లించే పద్దతిపైన మండల పరిషత్ ఆధీనమునకు తీసుకోవడము, త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడము.
- త్రాగునీటి పథకాలను మరియు చేతి పంపులను నిర్వహించడము నిధులను ప్రణాళిక బద్ధంగా పంపిణీ చేయడము.
- త్రాగు నీటి వనరులను తరచుగా శుభ్రము చేయించడము, నీటికి రోజు వారీగా క్లోరిన్ పౌడరును తగిన మోతాదులో (1,000 లీటర్ల నీటికి 2 గ్రాముల చొప్పున) కలిపించడము, క్లోరినేటర్ మీటరు, క్లోరోస్కోప్ ద్వారా పరీక్షించడము, సంబంధిత అధికారులు ముఖ్యంగా ఆర్.డబ్ల్యూ.యస్. ఎ.ఇ ని రక్షిత నీటి సరఫరా చేయుటలో చేపట్టిన చర్యలను సమీక్షించడము.
- వాల్టా చట్టం నియమ నిబంధనలు ఖచ్చితంగా అమలుకు చర్యలు తీసుకోవాలి.

- త్రాగునీటి నమూనాలను తరచుగా సేకరించి వాటిని పరీక్షించడానికి, తదుపరి చర్యలు తీసుకోవడానికి ఆర్.డబ్ల్యూ.యస్. ఎ.ఇ తో సమీక్షించడము అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడము.
- ఉమ్మడి త్రాగునీరు సరఫరా పథకాలను నిర్వహించడము.

**గ్రామీణ పారిశుధ్యం:**

- సంపూర్ణ పారిశుధ్యం కార్యక్రమం క్రింద అన్ని గ్రామ పంచాయితీల ద్వారా కార్యాచరణ ప్రణాళికలను తయారుచేయించి జిల్లా పరిషత్ ఆమోదానికి పంపడం.
- మండలములో ఈ క్రింది వారితో ఏర్పడిన కమిటీ సమర్థవంతంగా పనిచేయడానికి తగిన చర్యలు తీసుకోవడము.

| | | |
|---|---|---|
| 1)మండల పరిషత్ అధ్యక్షులు | – | ఛైర్‌పర్సన్ |
| 2)మెంబరు కన్వీనర్ | – | యం.పి.డి.ఓ |
| 3)ఇ.ఓ.(పి.ఆర్ & ఆర్.డి) | – | సభ్యులు |
| ఎ.ఇ (ఆర్.డబ్ల్యూ.యస్) | – | |
| యం.ఓ. (పి.హెచ్.సి) | | |
| ఎ.ఇ (హౌసింగ్) | | |

- మండలము, మండల మందలి అనేక గ్రామాలు సంపూర్ణ పారిశుధ్యాన్ని పాటించి నిర్మల్ పురస్కార్ అవార్డు పొందడానికి అర్హత పొందే విధంగా మండల పరిషత్ కృషి చేయాలి.

## 5. గ్రామీణాభివృద్ధి - మండల పరిషత్ పాత్ర

1. **గ్రామీణ ప్రాంతాలలో స్త్రీ మరియు శిశు అభివృద్ధి**

- గ్రామీణ స్త్రీలను సమీకరించి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటును ప్రోత్సహించడం.
- స్వయం సహాయక సంఘాలకు సంబంధిత శాఖల ద్వారా శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.
- ఈ సంఘాలు చేపట్టు సవ్వయం ఉపాధి కార్యక్రమాలకు మౌలిక సదుపాయాలు కల్పించడం.

2. **దారిద్ర్య నిర్మూలనకు పథకాలు**

ఎ) డి.ఆర్.డి.ఏ, యస్.సి కార్పోరేషన్, బి.సి. కార్పోరేషన్ మైనారిటీల కార్పోరేషన్, వెలుగు, స్టెప్, డి.బి.సిల ద్వారా అమలు జరిగే స్వయం ఉపాధి పథకాలు.

- పై శాఖల ద్వారా అమలు జరిగే స్వయం ఉపాధి కార్యక్రమాలను మండలస్థాయిలో అమలు చేయడము. లబ్దిదారుల ప్రాతిపదికగా జరిగే కార్యక్రమాలను పర్యవేక్షించడము.
- యస్.జి.యస్.వై పథకం మండల స్థాయి ప్రణాళికను ఆమోదించడం, మంజూరైన పథకాలను అమలుచేయడం.
- ఇందిర క్రాంతి పథకము కార్యక్రమాలు మరియు సిబ్బంది మండల పరిషత్ పర్యవేక్షణ మరియు నియంత్రణలో ఉండడము.
- ఇందిరక్రాంతి పథకము నిధులను మండల స్థాయిలో బాధ్యత గలిగిన ప్రభుత్వ అధికారి ద్వారా పంపిణీ చేయడము

- మండల సమాఖ్య నిర్ణయాలను మండల పరిషత్ ధృవీకరించడము.

బి) <u>వేతన ఉపాధి పథకాలు</u>

- **<u>యస్.జి.ఆర్.వై</u>** – మండల పరిషత్ నిధులు, గ్రామ పంచాయితీ నిధులకు సంబంధించిన పనుల ప్రణాళిక తయారి, ఆమోదించడము, అమలు, పర్యవేక్షణ.
- పథకము అమలులో గ్రామ పంచాయితీలకు సాంకేతికపరమైన సహాయాన్ని అందజేయడము, పథకము అమలు పర్యవేక్షించడము.
- **<u>యస్.జి.ఆర్.వై (యస్.సి, యస్.టి.) 22.5% నిధులు</u>**
  - ♦ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయుట
  - ♦ లబ్దిదారులను, కార్యక్రమాలను గుర్తించుట
  - ♦ పథకాలు అమలు చేయుట, పర్యవేక్షణ, మండల పరిషత్ సిబ్బందితో సమీక్షలు నిర్వహించడము

3. **<u>ఉపాది హామీపథకం</u>**

- మండలస్థాయిలో జరుగు 15% పనులకు కార్యాచరణ ప్రణాళిక మండల పరిషత్‌లో ఆమోదించి, మంజూరుకు జిల్లా పరిషత్‌కు పంపడం. ఆమోదం పొందిన వాటిని అమలు చేయడం.
- గ్రామ పంచాయితీలలో జరుగు పనులను పర్యవేక్షించడం, సమీక్షించడం.

4. **<u>వాటర్‌షెడ్సు అభివృద్ధి</u>**

- గ్రామ పంచాయితీల వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాలను తయారు చేయుట.
- వాటర్‌షెడ్ పథకాలను అమలు చేయడములో సాంకేతికపరమైన సహాయాన్ని అందించడము.

- వాటర్‌షెడ్ పథకాలతో ఇతర ప్రాంతాల అభివృద్ధి పథకాలను సమన్వయము చేయుట.
- వాటర్‌షెడ్ పథకాల ప్రగతి పర్యవేక్షించడము, సమీక్షించడము జరుగుచున్న ప్రగతి రిపోర్టు చేయడము.
- వాటర్‌షెడ్సు పథకాన్ని అమలు చేయుచున్న ఇతర శాఖలతో సమన్వయము చేయడము.
- సామర్థ్యాల పెంపుదలకు యం.వి.టి.సి మరియు సి.యల్.ఆర్.సిల ద్వారా చర్యలు తీసుకోవడము.

# 6. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో మండల పరిషత్ పాత్ర

**1. విద్యా సౌకర్యాల అభివృద్ధి**

- మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల అవసరము, కావలసిన ఉపాధ్యాయులు మరియు పరికరాల అంచనాలు తయారు చేసి మంజూరు కొరకు జిల్లా పరిషత్‌నకు పంపించుట.
- ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నిర్వహణ పర్యవేక్షించడము.
- పాఠశాలల భవనాలు, ఇతర పరికరాల నిర్వహణ
- విద్యార్థులకు పుస్తకాలు, ఆటవస్తువులు ఇతర పరికరాలు పంపిణీ చేయుట.
- ప్రాథమిక పాఠశాలల స్థాయిని పెంచే ప్రతిపాదనలు (Up gradation) జిల్లా పరిషత్‌నకు పంపించడము. పాఠశాల భవనాలను నిర్మించడము, పాఠశాలలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడము.
- మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించడము మరియు పర్యవేక్షించడము.
- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గుర్తించడము, ఉపాధ్యాయుల బదిలీలను కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించి ఖాళీపోస్టులను భర్తీ చేయడము, అవసరమైన చోట నియామకాలకు సిపార్సు చేయడం.
- యన్.ఆర్.ఐలు మరియు ఇతరుల నుండి నిధులు సేకరించడము.
- నాణ్యమైన విద్య చెప్పించడములో అవసరమైన పర్యవేక్షణ చేయడము.
- మండల విద్యాకమిటీలను మండల పరిషత్ అధ్యక్షతన ఏర్పాటు చేయడము యం.పి.డి.వో మరియు తహశీల్‌దార్లను సభ్యులుగా యం.ఇ.ఓ మెంబరు సెక్రటరీగా నియమించడము.

## 2. విద్యా వాలంటీర్ల నియామకము

- విద్యా వాలంటీర్ల నియామకంలో గ్రామ పంచాయితీల నుండి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి అంతిమ ఎంపిక కొరకు జిల్లా పరిషత్‌నకు పంపించడము.
- విద్యా వాలంటీర్ల పనితీరు గురించి గ్రామ పంచాయితీల నుండి వచ్చిన రిపోర్టులు పరిశీలించి తప్పుచేసిన వారిపైన తగిన శిక్ష విధించడానికి చర్యలు ప్రతిపాదించడము.
- మండల పరిషత్ స్థాయిలో పాఠశాల పనితీరు, పాఠశాలల సమస్యలు గురించి ఉపాధ్యాయులతో మరియు మండల పరిషత్ సిబ్బందితో మూడు నెలల కొకసారి మరియు ఉపాధ్యాయులు, మండల పరిషత్ సిబ్బంది పిల్లల తల్లి దండ్రులతో ఆరు నెలల కొకసారి సమావేశాలు నిర్వహించి సమీక్షించాలి. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

## 3. వయోజన విద్య మరియు విద్యను కొనసాగించే కార్యక్రమాలు

- మండల స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడము.
- పథకాల అమలు పర్యవేక్షణ మరియు సమీక్షలు నిర్వహించడము.
- క్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ నిర్వహించడము.
- విద్యా సెంటరులకు భోదన మరియు అభ్యాసన పరికరాలు అందజేయడము.
- అభ్యాసకుల ప్రగతి సమీక్షించడము మరియు మూల్యాంకనము చేయడము.
- మండల సాక్షరత సమితికి (యమ్.యస్.యస్.) మండల పరిషత్ అధ్యక్షులు, అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

## 7. ఆరోగ్యము మరియు పారిశుధ్యం - మండల పరిషత్ పాత్ర

### 1. ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడము

- ప్రజలకు అందించవలసిన ఆరోగ్యసేవల గురించి గ్రామ పంచాయితీల నుండి వచ్చిన ప్రతిపాదనలు మరియు మండల పరిషత్‌స్థాయిలో అవసరమైన ఆరోగ్యసేవలు గుర్తించి సదరు ప్రతిపాదనలను జిల్లా పరిషత్‌నకు మరియు జిల్లా ఆరోగ్య శాఖ అధికారికి పంపించడము.

### 2. మౌలిక సదుపాయాల కల్పన

- ఆరోగ్య సేవలు అందించడములో కావలసిన మౌలిక సదుపాయాల విషయంలో గ్రామపంచాయితీల ప్రతిపాదనలు మరియు మండల స్థాయి ప్రతిపాదనలను జిల్లా పరిషత్‌నకు పంపించడము.

### 3. పర్యవేక్షణ

- మండల స్థాయిలోని ఆరోగ్య కమిటీ ఆరోగ్యశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు సమీక్షించడము, సదరు సమీక్ష వివరాలు మండల పరిషత్ సమావేశమందు ఉంచడము మరియు జిల్లా పరిషత్‌నకు పంపించడము.

### 4. ఆరోగ్య విద్య మరియు ఆరోగ్య రక్షణ

- మండల స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయుట మరియు ఆరోగ్య క్యాంపులు నిర్వహించుట.
- హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధుల మీద ప్రజలలో అవగాహన కల్పించుట.

5. <u>ఆరోగ్య రక్షణ</u>

- సబ్ సెంటరుల నిర్వహణ, పర్యవేక్షణలో సహాయము చేయుట. క్షేత్రస్థాయి సిబ్బందిని అవసరమైన సెంటర్సుకు పంపించుట.
- ఆరోగ్యము, కుటుంబ సంక్షేమము మరియు పారిశుద్ధ్యం గురించి క్యాంపులు నిర్వహించడము, ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయుట.
- భారతీయ వైద్య పద్ధతుల డిస్‌పెన్సరీల నిర్వహణ పర్యవేక్షణలో సహాయముచేయుట.
- పాఠశాల ఆరోగ్యపథకాన్ని అమలు చేయడంలో తగిన ప్రోత్సహాన్ని కల్పించడము.
- మత్తు పదార్థాల బారినపడిన వారిని కౌన్సిలింగ్ పంపించడం, డి-అడిక్షన్ సెంటర్లలో చేర్పిండం, అవగాహన క్యాంపులు నిర్వహించడం.

6. <u>పారిశుద్ధ్యం</u>

- ప్రజా ఆరోగ్యం, పారిశుద్ధ్యం మరియు సేవలు అందించడములో కార్యక్రమాల పర్యవేక్షణ, మూల్యాంకనములో సహాయపడడము.

7. <u>ఆరోగ్య ఉప కేంద్రాలు</u>

- సబ్ సెంటరులకు మందులు, పరికరాలు, కుటుంబ నియంత్రణ సామగ్రి పంపిణీ పర్యవేక్షించడం.
- గర్భిణీస్త్రీల ఆరోగ్యం, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రచారం, ప్రజలలో అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవాలి.

- కుటుంబ సంక్షేమము మరియు కుటుంబ నియంత్రణ సేవల అమలు పర్యవేక్షణ, సమన్వయము
- ఐ.సి.డి.యస్. పథకము ద్వారా అమలు చేయబడుచున్న పాఠశాల ఆరోగ్య పథకము కేంద్రాలకు మందులు, పరికరాలు మరియు ఇతర సామగ్రి సరఫరా చేయడము.
- యన్.యస్.ఏ.పి. మరియు ఇతరసంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడములో మంజూరు, పంపిణీ, మరియు నిర్వహణ విషయంలో స్త్రీ మరియు శిశువులకు సహాయపడడము.

## 8. హెచ్.ఐ.వి/ఎయిడ్స్

- ప్రపంచ వ్యాప్తంగా పోల్చుకుంటే భారతదేశంలో సుమారు 10వ వంతు మంది ఉంటే 40 లక్షల మంది హెచ్.ఐ.వి. సోకిన వారు ఉన్నారు.
- దక్షిణాఫ్రికా తరువాత రెండవ స్థానం మనదే.
- వ్యాధి సోకిన వారిలో 70 శాతం మంది 15-44 సంవత్సరాల మధ్య వయస్సున్నవారు.
- ఆరు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, మణిపూర్, నాగాలాండ్ మరియు తమిళనాడు) ఒక శాతం కన్నా ఎక్కువగా గర్భిణీ స్త్రీలకు హెచ్.ఐ.వి. సోకింది.
- ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి. పాజిటివ్ కలిగిన వారు సుమారు 4 లక్షల మంది అని అంచనా.
- 91 శాతం లైంగిక సంపర్కం ద్వారానే ఈ వ్యాధి ప్రబలుతోంది.
- సెంటినల్ సర్వేలైన్స్ 2003 ప్రకారం గర్భవతులలో హెచ్.ఐ.వి. వ్యాప్తి 1.53 శాతం.

**వివిధ మార్గాల ద్వారా హెచ్.ఐ.వి. వ్యాప్తి:**

- లైంగిక సంబంధాల ద్వారా.
- అనారోగ్యకరమైన/ కలుషిత రక్తం ద్వారా.
- కలుషితమైన సూదులు, సిరంజీలు, వైద్య పరికరాల ద్వారా.
- వ్యాధిగ్రస్తురాలైన తల్లి నుండి గర్భస్త శిశువుకు
- నిర్థిష్టంగా చెప్పలేని యితర మార్గాల ద్వారా.

### ప్రవర్తనలో మార్పు ఎలా రావాలి?

హెచ్.ఐ.వి./ఎయిడ్స్ సంబంధించి, ఆ వ్యాధి సోకకుండా నిరోధించుకోగలిగే సమాచారం. ఖచ్చితమైన అవగాహన, తమను తాము రక్షించుకోగలిగే నైపుణ్యాలు అలవరుచుకున్నప్పుడు మానవ ప్రవర్తనలో మార్పు తప్పనిసరిగా వస్తుంది. ఈ మార్పుతో మన రాష్ట్రాన్ని ఎయిడ్స్ రహితంగా తీర్చిదిద్దుకోవచ్చు.

**<u>ఇలా రాదు</u>**

**<u>వ్యాధి గ్రాస్తులతో:</u>**

- కౌగిలించుకోవడం.
- చేయి చేయి కలపడం.
- కలిసి భుజించుట, భోజనానికి ఉపయోగించే పాత్రల ద్వారా
- ఉమ్మడి మరుగుదొడ్లు
- దోమ కుట్టడం వలన
- సాధారణ ముద్దు పెట్టుకోవడం వలన వ్యాధి వ్యాపించదు.

**ఎలా ఉంటుంది?**

- శరీరంలో జబ్బులను తట్టుకొనే శక్తి (వ్యాధి నిరోధక శక్తి) క్షీణించడం వలన పలు వ్యాధులకు గురయ్యే పరిస్థితినే ఎయిడ్స్‌గా గుర్తించాలి.
- ఈ వ్యాధి సోకిన వ్యక్తిలో వ్యాధి నిరోధక శక్తి క్రమేణ క్షీణించడం వలన వివిధ రకాలైన జబ్బులు వస్తుంటాయి. ఇదే ఎయిడ్స్ వ్యాధి దశ. ఈ దశలోకి రావడానికి సాధారణంగా హెచ్.ఐ.వి సోకిన నాటి నుంచి సుమారు 7-10 సం॥ల కాలం పట్టవచ్చు.
- రోగి శరీరం వ్యాధి క్రిములతో పోరాడలేని స్థితికి వచ్చేవరకు వైరస్ వ్యాధి

నిరోధక వ్యవస్థలోని కణాలను చంపుతుంది. తద్వారా ఈ క్రింది లక్షణాలు కనిపిస్తాయి.

- నెల రోజుల్లో శరీరం బరువులో 10 శాతం తగ్గడం.
- నెలరోజులకు మించి జ్వరం, విరోచనాలు, దగ్గు.
- దురదతో కూడి చర్మరోగాలు, శరీరం మీద నీటి పొక్కులు వస్తాయి. ఇవి నొప్పిగా ఉంటాయి.
- నోట్లో తెల్లమచ్చలు, పుండ్లు.
- లింఫ్ గ్రంథులు వాయడం.

**మనం చేయవలసినవి**

- వివాహానికి ముందు లైంగిక సంబంధాలు పెట్టుకోవద్దు. పెట్టుకునే వారిని నివారించాలి.
- వివాహమైన తర్వాత భార్య / భర్తతో మాత్రమే లైంగిక సంబంధం పరిమితం చేసుకోవాలి. వివాహేతర లైంగిక సంబంధాలు పెట్టుకోవద్దు.
- పై రెండూ పాటించడం సాధ్యం కానపుడు విధిగా, కండోమ్ వాడడం.
- ఒకరు వాడిన సూది, సిరంజి వాడొద్దు, ఇది సాధ్యంకాకపోతే కనీసం 20 నిమిషాలు వేడినీటిలో మరగించాలి.
- గర్భిణీ స్త్రీలు హెచ్.ఐ.వి పరీక్ష చేయించుకొని, హెచ్.ఐ.వి ఉన్నట్లైతే డాక్టరు సలహా ప్రకారం తగు నివారణ చర్యలు తీసుకొనవలెను.
- రక్తమార్పిడప్పుడు పరీక్షించిన రక్తంను లైసెన్సు పొందిన రక్తనిధి నుండి మాత్రమే వాడాలి.
- మగవారు మంగలి షాపులలో ప్రతిసారీ క్రొత్త బ్లేడు వాడేటట్లు చూసుకోవాలి.

# 9. స్త్రీ మరియు శిశు అభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర

## 1. స్త్రీ మరియు శిశు అభివృద్ధిలో మండల పరిషత్ పాత్ర

- అభివృద్ధికి సంబంధించిన అన్ని సెక్టారులలో స్త్రీకి సమాన అవకాశాలు గురించిన సమాచారాన్ని ప్రచారం చేయడము
- బాల్య వివాహాలు, Immoral trafficking మొదలగు సామాజిక రుగ్మతలు మరియు స్త్రీని ఏకాకిని చేయు కుతంత్రాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడము.
- మహిళలు ఆర్థికంగా బలపడడానికి ఆదాయాన్ని పొందగల కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశాలను కల్పించడము
- అసంఘటిత సెక్టారులలో పనిచేయుచున్న మహిళల సంక్షేమము, ఆర్థికాభివృద్ధిని కాపాడుటలో చర్యలు తీసుకోవడము.
- వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవడము, విలేజి రెవెన్యూ అధికారిని మరియు తహశీల్‌దార్లతో సమీక్షించడము
- మహిళలకు ఆదాయాన్ని సమకూర్చే పథకాలను, కార్యక్రమాలను గుర్తించడము.

## 2. గర్భిణీ స్త్రీలకు సహాయము

- గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వము కల్పించిన సమాచారము, స్త్రీలలో సరైన వివాహపు వయస్సు మరియు చిన్న కుటుంబ ఆవశ్యకత మొదలగు విషయాల గురించి మహిళలలో అవగాహన కల్పించడములో స్త్రీ మరియు శిశు సంక్షేమ డివిజనల్ స్థాయి అధికారులతో, మరియు మండల స్థాయి అధికారులతో సమీక్షించడము.

## 3. గ్రామీణ ప్రాంతాలలో స్త్రీ మరియు శిశు అభివృద్ధి

- స్త్రీ మరియు శిశు అభివృద్ధి గురించి సంవత్సర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయుట.
- జిల్లా పరిషత్ మరియు గ్రామ పంచాయితీలు శిక్షణ తరగతులు మరియు వర్కు షాపులు నిర్వహించడానికి సహాయాన్ని అందించడము.
- గ్రామ పంచాయితీ స్థాయిలో ప్రభుత్వ శాఖల సేవలు ప్రజలకు అందించడములో శాఖల మధ్య సమన్వయ పరచడము.
- వివిధ పథకాలు అమలు చేయడములో యన్.జీ.ఓల ద్వారా మహిళలను సమీకరించడము

## 4. శిశు సమగ్రాభివృద్ధి

- స్త్రీ మరియు శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు సిబ్బంది కార్యక్రమాలు పర్యవేక్షించడము.
- పథకాలు అమలు చేయడములో కావలసిన పౌష్టికాహార సరకులు, అవుసరమైన మందులు సేకరించడములో అధికారులకు సహాయపడడము మరియు పర్యవేక్షించడము
- స్త్రీ మరియు శిశు అభివృద్ధి గురించి అమలు చేయు పథకాల విషయములో తగిన మౌలిక సదుపాయాలు కల్పించడము
- ప్రమాదకరమైన మరియు ఇతర వృత్తులలో పనిచేయుచున్న బాల కార్మికులను గుర్తించడములో సహాయబడడము.
- గ్రామ పంచాయితీలలో అంగన్‌వాడి భవనాలను నిర్మించడము.

**5. బాలికల సంరక్షణ పథకము**

- అర్హత ఉన్న బాలికలను గుర్తించడములో సిబ్బంది పనితీరు పర్యవేక్షించడము పథకము అమలు సమీక్షించడము
- పథకాన్ని మంజూరు చేయడము మరియు అమలు చేయడము

**6. బాలిక సంమృద్ధి యోజన**

- పథకాన్ని అమలు చేయడములో సంబంధిత మండల స్థాయి సిబ్బంది పని పర్యవేక్షించడము మరియు సమీక్షించడము.
- పథకాన్ని మంజూరు చేయడము మరియు అమలు చేయడము

**7. మహిళా సాధికారత పథకాలు**

1. జాతీయ ప్రాథమిక స్థాయి బాలికల విద్యా పథకము
2. సర్వ శిక్ష అభియాన్ పథకము
3. అక్షరాస్యత కార్యక్రమం – అక్షరాస్యత అనంతర కార్యక్రమం
4. స్వయం సహాయక బృందాలు
5. దీపం పథకము
6. గృహిణి
7. యస్.జి.యస్.వై
8. జాతీయ వృద్ధ్యాప్య పింఛను పథకము
9. జాతీయ కుటుంబ ప్రయోజన పథకము
10. సరాస్ (జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వము డ్వాక్రా/స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెట్

సదుపాయాలు కల్పించడానికి రీజినల్ స్థాయిలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు)

11. రాజీవ్ యువశక్తి.

12. పై కార్యక్రమాల అమలు పర్యవేక్షణ డివిజినల్, మండలస్థాయి సిబ్బంది పనితీరు సమీక్షలు చేయడము.

## 8. మహిళా సహకార ఆర్థిక సంస్థ

మహిళా సహకార ఆర్థిక సంస్థ ద్వారా ప్రతి జిల్లాలో మహిళా ప్రాంగణం నడపబడుచున్నది. మహిళా ప్రాంగణాలలో మహిళలలో నైపుణ్యాలు పెంచి స్వయం ఉపాధి కొరకు నిర్వహించబడుచున్న శిక్షణ కార్యక్రమాలు.

1. వృత్తి లేదా ఉపాధి కార్యక్రమాలలో శిక్షణ
2. ఔత్సాహిక పారిశ్రామిక మహిళల అభివృద్ధి
3. అవగాహన కార్యక్రమాలు
4. ప్రదర్శనా కార్యక్రమాలు
5. అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ
6. ఉత్పత్తి కార్యక్రమాలు
7. బాలికా కార్మికులకు సమగ్ర పునరావాసం
8. మహిళలు తయారు చేసిన వస్తువుల విక్రయం
9. మదర్ యూనిట్లు
10. తరుణీ వికాస కేంద్రాల నిర్వహణ
11. ఇంకు బేటర్లు
12. భూ అభివృద్ధి.

- మహిళా ప్రాంగణాలలో నిర్వహించే మహిళా శిక్షణ కార్యక్రమాలకు మండల పరిధిలో లబ్ధిదారులను ఎంపిక చేసి పంపడం శిక్షణ తారువాత శిక్షణ పొందినవారు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి మొదలగు విషయాల గురించి సమీక్ష చేయడం.

## 9. అంగన్‌వాడి కార్యక్రమాలు

- అంగన్‌వాడి కార్యకర్తల ఎంపిక కమిటీలలో మండల పరిషత్ అధ్యక్షుడు/ అధ్యక్షురాలు సభ్యత్వం కలిగి ఉంటారు.
- మండల పరిషత్‌లో ఉన్న అంగన్‌వాడి కార్యకర్తల కమిటీ బడ్జెట్ మరియు వ్యయాల సమీక్ష
- కార్యక్రమాల అమలులో అంతరాలను గుర్తించి విద్యా శాఖ మరియు ఆరోగ్యశాఖలతో సమన్వయాన్ని ఏర్పాటు చేయడము ముఖ్యంగా శిశు సంరక్షణలో ఆరోగ్యపరీక్షల నిర్వహణ.
- బాలిక సంవృద్ధి యోజన, కిశోరి శక్తి యోజన, బాలిక శిశు సంరక్షణ పథకము క్రింద లబ్ధిదారులకును ఎంపికచేసి, మంజూరుకు సిపార్సుచేయడం.
- బాలిక సదనాలలో అడ్మిషనులు మంజూరు చేయడము.
- మహిళా, శిశు అభివృద్ధికి మండల పరిషత్ సాధారణ నిధులనుండి 15% నిధులు ఖర్చు చేయడము. పర్యవేక్షణ, పథకాల అమలు, నిధుల వినియోగం మొదలగు విషయాల గురించి యం.పి.డి.ఓతో సమీక్షలు నిర్వహించడము.
- సామాజిక రుగ్మతలు అయిన వరకట్నము, బాల్య వివాహాలు, లైంగిక ధోపిడీలకు వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజలను సమీకరించగలగడము.

## 10. యస్.సి/యస్.టి వర్గాల సంక్షేమంలో మండల పరిషత్ పాత్ర

**వసతి గృహాల ఏర్పాటు, నిర్వహణ మరియు విద్యార్థుల సంక్షేమము:**

- విద్యార్థులకు స్కూలు యూనిఫాంలు, పుస్తకాలు మరియు ఇతర పరికరాల పంపిణీ పర్యవేక్షించడము.
- వసతి గృహాల నిర్వహణలో సహాయపడటము.

1. **విద్యార్థుల వసతి గృహాలు**

- **అడ్మిషనులు:-** అడ్మిషనులు కోరుకొనే విద్యార్థుల అర్హతలను పరిశీలించి అర్హత కలిగిన విద్యార్థుల పేర్లను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లేదా జిల్లా పరిషత్ వారికి సిఫారసు చేయడము.
- **పాఠశాల యూనిఫాంలు, పుస్తకాలు, మరియు ఇతర పరికరాలు:** వసతి గృహాల విద్యార్థుల యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు ఇతర అవసరాలు అంచనావేసి వాటిని పంపిణీ చేయించడానికి సాంఘిక సంక్షేమ శాఖ వారి ద్వారా చర్యలు తీసుకోవడము. సమీక్షలు నిర్వహించడము.
- **వసతి గృహాల పర్యవేక్షణ, నిర్వహణ మరియు మరమ్మత్తులు:** వసతి గృహాల పనితీరు, వసతి గృహాల నిర్వహణ మరియు మరమత్తులు పర్యవేక్షించడము, మండల నిధుల మేరకు వసతి గృహాల మరమ్మత్తులు నిర్వహించడము.
- **వసతి గృహాల సక్రమీకరణ (రేషనలైజేషన్):** వసతి గృహాల అవసరాన్ని పరిశీలించి రేషనలైజేషన్ ప్రతిపాదనలను పరిశీలించి తదుపరి చర్యకొరకు జిల్లా పరిషత్‌నకు సిఫారసు చేయడము.

- **నూతన వసతి గృహాలు ఏర్పాటు**

గ్రామ పంచాయితీలు పంపిన మరియు మండల పరిషత్ ప్రతిపాదనలను పరిశీలించి జిల్లా పరిషత్‌నకు మంజూరు కొరకు పంపుట.

- **అపరిశుభ్రమయిన వృత్తులలో ఉన్నవారి చదువుకునే పిల్లలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్పులు.**

గ్రామ పంచాయితీలు గుర్తించిన అపరిశుభ్ర వృత్తులలో ఉన్న స్కావెంజర్లు, ఫ్లైయర్సు, టానర్సు మరియు స్వీపర్ల ప్రీ-మెట్రిక్స్ చదువుకుంటున్న పిల్లలకు స్కాలర్‌షిప్పులు మంజూరుకు సిఫార్సు చేయుట.

- **కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణము, అంబేద్కర్ విగ్రహాలు**

కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణము కొరకు స్థలాల ఎంపిక, భవనాల నిర్వహణ అంబేద్కర్ విగ్రహాల నిర్మాణాలకు సిఫార్సు చేయుట.

- **అత్యాచార బాధితులు**
- అత్యాచారాలను ఎదుర్కోవడము, అమలులో ఉన్నచట్టాలు, సహాయ కార్యక్రమాలు మొదలగు విషయాలపైన ప్రజలలో ముఖ్యంగా బలహీన వర్గాలలో అవగాహన కల్పించడము.
- అత్యాచారాలకు గురైనవారిని గుర్తించి జిల్లా కలెక్టరు గారికి సహాయము మరియు పునరావాసము గురించి సిఫారసు చేయడము.
- సహాయ, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించడము.
- **కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు**
- కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులను గుర్తించి ప్రోత్సాహకాల మంజూరు కొరకు జిల్లా పరిషత్‌నకు ప్రతిపాదనలు పంపించడము.

- **<u>యస్.సి ప్రాంతాలలో లైబ్రరీలు/పఠనా మందిరాల ఏర్పాటు</u>**
- యస్.సి ప్రాంతాలలో లైబ్రరీలు/పఠనా మందిరాల ఏర్పాటు చేయు ప్రతిపాదనలు జిల్లా పరిషత్‌నకు సిఫారసు చేసి పంపించడము.
- క్రొత్తగా మంజూరైన లైబ్రరీలు/పఠనా మందిరాలు నిర్మించడము గతంలో ఉన్న వాటిని నిర్వహించడము, అవసరమైన మరమ్మత్తులు చేయడము.
- **<u>బలహీన వర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు యూనిఫాంలు మరియు పుస్తకాల సరఫరా</u>**

  అర్హత కలిగి ఉన్న విద్యార్థులకు ఉపకార వేతనాలు, యూనిఫాంలు మరియు పుస్తకాల మంజూరు కొరకు జిల్లా పరిషత్‌నకు ప్రతిపాదనలు పంపించడము మంజూరైన వారికి పంపిణీ చేయడము.

**<u>ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు</u>**

- సాంఘిక సంక్షేమ శాఖ యస్.సి/యస్. టి వర్గాల ఆర్థిక అభివృద్ధికి ఈ క్రింది కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని ఇస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక, కార్యక్రమాల అమలు, నిర్వహణ సాంఘిక సంక్షేమ మండలస్థాయి, డివిజినల్ స్థాయి అధికారులతో సమీక్షించాలి. కార్యక్రమాల అమలు పర్యవేక్షించాలి.

**<u>1. షెడ్యూల్డు కులాల సంక్షేమము</u>**

I) యన్.యస్.యఫ్.డి.సి స్వయం ఉపాధి పథకాలు

II) జోగినులు/బసివినులు/మాతమ్మల పునరావాసం

III) స్కావంజరుల పునరావాసం

IV) బాండెడ్ లేబర్ పునరావాసం

V) స్వయం సహాయ బృందాలకు ఆర్థిక సహాయము

VI) భూమి కొనుగోలు పథకము

VII) చిన్న నీటి పారుదల పథకాలు

VIII) బోరు బావుల పథకము

IX) వ్యవసాయ బావుల త్రవ్వకము

X) విద్యుత్తు మోటారుల సరఫరా

XI) భూమి అభివృద్ధి పథకము

XII) పండ్ల తోటల పెంపకము

XIII) గృహ నిర్మాణ పథకము

XIV) ఇంటి స్థలాలు

**2. <u>షెడ్యూల్డు తెగల సంక్షేమము</u>**

- గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఈ క్రింది పథకాలను అమలు చేస్తున్నారు. సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు.

I పశు సంవర్ధన

II కుటీర పరిశ్రమ

III కాఫీతోటల పెంపకము

VI ఉద్యాన వనాల పెంపకము

V ట్రైకార్ ద్వారా ఆర్థిక సహాయం – మార్జిన్ మనీ

VI యానాదుల అభివృద్ధి

VII జీడి మామిడి తోటల అభివృద్ధి

VII ట్రైకార్ పథకాలు

A) భూమి కొనుగోలు పథకాలు

B) చిన్న నీటి వనరుల పథకాలు

C) బోరు బావుల పథకాలు

D) బిందు సేద్యం

E) వ్యవసాయ బావులు

F) ఫిల్టర్ పాయింటులు

G) చెక్ డ్యాములు

H) సబ్ మెర్జిబుల్ పంపుసెట్లు

I) పైపు లైన్లు

J) భూమి అభివృద్ధి

K) ఉద్యాన వనపథకాలు

L) యన్.యస్.టి.యఫ్.డి.సి స్వయం ఉపాధి పథకాలు

**షెడ్యూల్డు ప్రాంతాలలో ప్రత్యేకంగా అమలు చేయుచున్న పథకాలు**

1. గిరిజన ప్రాంతాలలో త్రాగునీరు, ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం సామాజికాభివృద్ధి కొరుకు పథకాలు

I) గిరిజన గ్రామలకు విద్యుత్తు సౌకర్యం

II) గృహవసతి

III) ఇండ్ల పట్టాలు

VI) స్వయం సహాయ సంఘాలు

V) చిన్న నీటి వనరుల అభివృద్ధి

VI) నీరు, భూమి అభివృద్ధి, పరిరక్షణ

VII) పశు గణాభివృద్ధి

2. రక్షణ చట్టాలు – అమలు

3. తెగల కుల ధృవీకరణ సమస్య

4. భూమి బదలాయింపు చట్టాలు

**5. శిక్షణ**

గిరిజనులలో అవగాహన మరియు నైపుణ్యాలను పెంచడానికి మండల స్థాయిలో శిక్షణల ఏర్పాటు

**6. ప్రకృతి వైపరీత్యాల సమయాలలో సహాయకార్యక్రమాలు**

రెవెన్యూ మరియు గిరిజన సంక్షేమ శాఖల సమన్వయముతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ పునరావాస కార్యక్రమాలు అమలు చేయడం, పర్యవేక్షించడము చేయాలి.

**7. యస్.జి.ఆర్.వై 22.5% నిధుల వినియోగం**

- యస్.జి.ఆర్.వై నిధులలో జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధుల నుండి 22.5% నిధులు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ఖర్చు చేయాలి. మండల పరిషత్తులు లబ్ధిదారుల ఎంపిక, పథకాల అమలు, నిర్వహణ పర్యవేక్షించాలి. నిధుల వినియోగం, ఆస్తుల నిర్వహణ, పేద లబ్దిదారుల ఆర్థికాభివృద్ధి యం.పి.డి.ఓ.తో సమీక్షలు నిర్వహించాలి.
- ప్రతి గ్రామ పంచాయితీ యస్.జి.ఆర్.వై నిధుల నుండి 50 శాతం నిధులు

యస్.సి, యస్.టి ప్రాంతాలలో సమాజ సౌకర్యం నిమిత్తం సామాజిక పనులు నిర్వహించాలి. ప్రతి గ్రామ పంచాయితీ చేస్తున్న ఖర్చు, నిర్మించిన ఆస్తులు పంచాయితీ సెక్రటరీలు, ఇ.ఓ (పి.ఆర్. & ఆర్.డి) యం.పి.డి.ఓ లతో సమీక్షలు నిర్వహించాలి.

**8. విద్యుత్తు, త్రాగునీరు, గృహనిర్మాణాలు, పారిశుద్ధ్యం కార్యక్రమాలు**

యస్.సి., యస్.టి ప్రాంతాలలో అమలు చేయుచున్న విద్యుత్తు, త్రాగునీరు, గృహనిర్మాణం మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలను మండల స్థాయి మరియు డివిజినల్ స్థాయి అధికారులతో సమీక్షించాలి. కార్యక్రమాల అమలు పర్యవేక్షించాలి.

**9. యస్.సి. యస్.టి వర్గాల హక్కుల రక్షణ**

యస్.సి, యస్.టి వర్గాల హక్కుల రక్షణ కొరకు అమలులో ఉన్న చట్టాల ప్రకారం వారి హక్కుల రక్షణ గురించి రెవెన్యూ, సాంఘిక సంక్షేమ అధికారులతో సమీక్షలు నిర్వహించాలి.

**10. వెట్టిచాకిరి మరియు బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన**

- వెట్టిచాకిరి చేయువారిని మరియు బాల కార్మికులను గుర్తించి తహశీల్దార్ల సహాయంతో వారి విముక్తి మరియు సహాయ పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించడము.

## 11. వెనుకబడిన తరగతుల సంక్షేమములో - మండల పరిషత్ పాత్ర

1. **వసతి గృహాలు - విద్యార్థుల నమోదు**

- వసతి గృహాలలో విద్యార్థుల అడ్మిషనులు మండల స్థాయి కమిటీ పరిశీలించడము, మంజూరు చేయడము.

**మండల స్థాయి కమిటీ**

| | | |
|---|---|---|
| మండల పరిషత్ అధ్యక్షులు | - | ఛైర్‌పర్సన్ |
| వెనుకబడినతరగతుల సహాయసంక్షేమఅధికారి | - | కన్వీనర్ |
| జెడ్.పి.టి.సి<br>యమ్.పి.డి.ఓ<br>యమ్.ఆర్.ఓ<br>యమ్.ఇ.ఓ | - | సభ్యులు |

2. **నోటు పుస్తకాలు, వర్కుపుస్తకాలు మరియుఇతర సామగ్రి సేకరించడము**

- అవసరమైన మెటీరియల్సు అంచనావేసి ప్రతిపాదనలు జిల్లా పరిషత్‌నకు పంపించడము.

3. **మెటీరియల్సు పంపిణీ**

- విద్యార్థులకు మెటీరియల్సు ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేయుట

4. **వసతి గృహాల నిర్వహణ**

- వసతి గృహాల నిర్వహణ ప్రతిపాదనలు జిల్లా పరిషత్‌కు పంపించుట మంజూరయిన పనులను నిర్వహించుట.

5. <u>క్రొత్త వసతి గృహాలు</u>

- క్రొత్త వసతి గృహాలను ఏర్పాటు చేయుటకు తగిన ప్రతిపాదనలను జిల్లాపరిషత్‌నకు పంపించుట.

6. <u>ఆరోగ్యము, పారిశుద్ధ్యం</u>

- గ్రామపంచాయితీ, ఆరోగ్య అధికారి సహకారంతో ఆరోగ్యము మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు చేయాలి.

7. <u>యూనిఫాంలను కుట్టించుట</u>

- జిల్లా పరిషత్‌ల ద్వారా నిర్వహించబడుతున్న కుట్టు కేంద్రాల ద్వారా విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించుట.

8. <u>ఉపకార వేతనాలు మరియు ట్యూషన్ ఫీజు భర్తీ చేయుట</u>

- ప్రజాప్రతినిధుల సమక్షంలో మండల స్థాయిలో ప్రిన్సిపల్సునకు, కాలేజీ స్థాయిలో విద్యార్థులకు ఉపకారవేతనాలు, ట్యూషన్ ఫీజుల భర్తీ చెక్కులను పంపిణీ చేయుట.
- ప్రతిపాదనలను మండలస్థాయిలో పరిశీలించి సిఫార్సు చేయడం.

9. <u>నోటు పుస్తకాల పంపిణీ</u>

- మండల పరిధిలోని విద్యార్థులకు కావలసిన నోటుపుస్తకాలు అవసరాన్ని అంచనావేసి జిల్లా పరిషత్‌నకు పంపించుట.

10. <u>కులాంతర వివాహాలకు పారితోషికము</u>

- ప్రతిపాదనలు పరిశీలించి మంజూరు కొరకు జిల్లా పరిషత్‌నకు పంపించుట. పారితోషికము మండల స్థాయిలో పంపిణీ చేయుట.

## 11. న్యాయవాదులకు సబ్సిడీ

- న్యాయవాదులకు సబ్సిడీ ప్రతిపాదనలు పరిశీలించి మంజూరు కొరకు జిల్లా పరిషత్‌నకు పంపించుట.

## 12. స్టడీ సర్కిల్

- సడ్టీ సర్కిల్ చదువుకొనాలని కోరుకొనేవారి ప్రతిపాదనలు పరిశీలించి సిఫారసు చేయడము.

## 13. నూతన కమ్యూనిటీ హాల్సు, నిర్వహణ

- నూతనంగా నిర్మించవలసిన కమ్యూనిటీ హాళ్ళ ప్రతిపాదనలు జిల్లా పరిషత్‌నకు పంపించడము. మంజూరయిన కమ్యూనిటీ హాళ్ళను నిర్మించడము, నిర్వహించడము.

## 14. లైబ్రరీలు మరియు పఠనా మందిరాలు

- నిర్మించవలసిన లైబ్రరీలు, పఠనా మందిరాల ప్రతిపాదనలను మంజూరు కొరకు జిల్లా పరిషత్‌లకు పంపించుట.

## 15. వృద్ధాశ్రమాలు

- వృద్ధులకు ఆశ్రమాలు నిర్మించడానికి స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించుట.

## 12. వికలాంగుల సంక్షేమం - మండల పరిషత్ పాత్ర

**1. అంగవైకల్యము ఉన్నవారికి ఆర్థిక సహాయము**

- అంగవైకల్యము ఉన్నవారి పునరావాసానికి స్వయం ఉపాధి పథకాలను గుర్తించి తగిన ప్రతిపాదనలు తయారు చేయించి మంజూరు కొరకు వికలాంగుల సంక్షేమ శాఖకు పంపించుట.

**2. వృత్తి విద్య పునరావాస కేంద్రాలు మరియు జిల్లా పునరావాస కేంద్రాలు**

- ప్రత్యేక వృత్తివిద్యా పునరావాస కేంద్రాలు మరియు జిల్లా పునరావాస కేంద్రాలలో సమన్వయము కలిగి అర్హులయిన లబ్దిదారులకు పునరావాసం కల్పించుట.

**3. వికలాంగుల కొరకు పరికరాలు కొనే సంస్థలు, ప్రభుత్వము మధ్య సమన్వయము**

- వికలాంగులకు వివిధ సంస్థలు, ప్రభుత్వము ద్వారా పరికరాలు కొని పంపిణీ చేయడానికి తగిన సమన్వయము నిర్వహించడము.

**4. 3%నిధులు**

- అంగవైకల్యము ఉన్నవారి సంక్షేమానికి వివిధశాఖల వద్ద ప్రత్యేకించబడిన 3శాతం నిధుల నుండి ఖర్చు చేయడానికి ఆయాశాఖలకు ప్రతిపాదనలు పంపించుట.

**5. దృష్టిలోపమున్న వికలాంగులకు బ్రెయిలీ పుస్తకాలు పంపిణీ**

- దృష్టిలోపమున్న వికలాంగులకు బ్రెయిలీ పుస్తకాలను వికలాంగుల కార్పోరేషన్ సహకారంతో పంపిణీచేయుట.

**6. స్వచ్ఛంద సంస్థలు – అంగవైకల్యమున్న వారికి సహాయము**

- అంగవైకల్యము ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వము, వికలాంగుల సంక్షేమ శాఖవారి ద్వారా సహాయం పొందుచున్న స్వచ్ఛంద సంస్థలు వికలాంగులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తనిఖీ చేయుడము, పర్యవేక్షించడము.

**7. స్వచ్ఛంద సంస్థలు – కుష్టు వ్యాధిగ్రస్తులకు సహాయము**

- కేంద్ర ప్రభుత్వము నుండి కుష్టువ్యాధి గ్రస్తుల సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకొరకు సహాయాన్ని పొందుచున్న స్వచ్ఛంద సంస్థలు నిర్వహించుచున్న కార్యక్రమాలను తనిఖీ చేయడము, పర్యవేక్షించడము.

**8. ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు**

- అంగవైకల్యము ఉన్న వారిని గుర్తించి వారికి ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడము.

# 13. ప్రజా పంపిణీ వ్యవస్థ

మన రాష్ట్రంలో 41,298 చౌకధరల షాపులు పనిచేస్తున్నాయి. ప్రభుత్వము ఈ చౌకధరల షాపుల ద్వారా బియ్యం, గోధుమలు, పంచదార, కిరోసిన్ మొదలగు నిత్యావసర వస్తువులను అర్హతలను బట్టి కార్డులు కలిగిన ప్రజానీకానికి ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు ప్రతినెల పంపిణీ చేస్తున్నారు.

<u>ముఖ్య విషయాలు</u> :

- వివిధ మండలాలకు కేటాయించిన నిత్యవసర వస్తువుల ఉత్తర్వులను తహశీల్‌దార్లు మండల పరిషత్ అధ్యక్షులకు పంపిస్తారు.
- ధరల వివరాలు, ప్రతి కార్డుకు జారీచేయు అత్యవసర వస్తువుల వివరాలు తహశీల్‌దార్ కార్యాలయమునుండి మండల పరిషత్ కార్యాలయానికి పంపిస్తారు.
- మండల పరిషత్ అధ్యక్షుడు మండల ఆహార సలహా కమిటీలో సభ్యుడుగా వ్యవహరిస్తారు. కమిటీ సమావేశంలో ప్రజాపంపిణీ వ్యవస్థ మండలములో నిర్వహించబడుతున్న తీరుతెన్నులపైన సమీక్షలు చేయవచ్చు.
- మండల పరిషత్ ద్వారా నామినేట్ చేయబడిన ముగ్గురు మహిళా సభ్యులు మండల ఆహార సలహా కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరు కమిటీ సమావేశములో ప్రజాపంపిణీ వ్యవస్థ మండల పరిధిలో పనిచేయుచున్న విధానంపైన సమీక్షలు నిర్వహించవచ్చు. (జీ.ఓ.యమ్.యస్.నెం.7 తేదీ 01-02-2006)
- గ్రామ స్థాయి ఆహార సలహా కమిటీతో ఆ గ్రామ పంచాయితీకి సంబంధించిన యం.పి.టి.సి. సభ్యుడు/సభ్యురాలుగా ప్రజాపంపిణీ వ్యవస్థ గ్రామ పంచాయితీ ప్రాంతములో పనిచేయుచున్న విధానాన్ని సమీక్షించవచ్చు. (జీ.ఓ.యమ్.యస్.నెం.7)

**ఆహార సలహా కమిటీ సభ్యులు :**

**1. మండల స్థాయి ఆహార సలహా కమిటీ :**

- రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు/సబ్ కలెక్టరు – ఛైర్‌మెన్
- మండల పరిషత్ అధ్యక్షులు – వైస్ ఛైర్‌మెన్
- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీనుండి ఒక ప్రతినిది –సభ్యుడు
- సంబంధిత మండల పరిషత్ జెడ్.పి.టి.సి.సభ్యుడు/సభ్యురాలు –సభ్యుడు
- మండల పరిషత్ ద్వారా ప్రతిపాదించబడిన ముగ్గురు మహిళా సభ్యులు –సభ్యులు
- జీ.ఓ.ప్రకారం నియమించబడే ఇతరులు –సభ్యులు

**2. గ్రామ పంచాయితీస్థాయి ఆహార సలహా కమిటీ**

- గ్రామ పంచాయితీ సర్పంచ్ –ఛైర్‌మెన్
- గ్రామానికి సంబంధించిన యం.పి.టి.సి.సభ్యుడు/సభ్యురాలు –సభ్యుడు
- గ్రామ పంచాయితీ ద్వారా నామినేట్‌చేయబడిన –సభ్యులు
  (ఒక మహిళతో సహా) 6గురు సభ్యులు
- జీ.ఓ.ప్రకారం నియమించబడే ఇతరులు –సభ్యులు
- పంచాయితీ సెక్రెటరీ –మెంబరు కన్వీనర్

**ఒక్కొక్క కుటుంబానికి పంపిణీ చేసే నిత్యావసర సరుకులు**

**బియ్యం :-**

1) పేద కుటుంబాల వారికి (తెల్ల కార్డులు ఉన్నవారికి) కుటుంబములోని ప్రతి వ్యక్తికి 4 కిలోల చొప్పున గరిష్టంగా ఒక కుటుంబానికి నెలకు 20 కిలోలు మించకుండా

2) <u>ఏ.ఏ.వై. కుటుంబాలవారికి (అంత్యోదయ అన్నయోజన పథకము)</u>

కుటుంబములో ఉన్నవారి సంఖ్యతో సంబంధము లేకుండా ఒక్కొక్క కుటుంబానికి నెలకు 35 కిలోలు మించకుండా.

3) <u>అన్నపూర్ణ బియ్యం</u>: అర్హత ఉన్న లబ్ధిదారునికి ఉచితంగా ప్రతినెల 10 కిలోల చొప్పున.

4) <u>దారిద్ర్యరేఖకు ఎగువనున్న కుటుంబాలకు (పింక్‌కార్డు వారికి)</u> ఒక్కొక్క కుటుంబానికి నెలకు 35 కిలోలకు మించకుండా..

5. <u>వికలాంగులయిన నేతపనివారికి</u> జనవరి 2006 నుండి ఒక్కొక్క లబ్ధిదారునకు నెలకు 25 కిలోల చొప్పున బియ్యం ఉచితంగా ఇవ్వబడుతుంది.

6. <u>దారిద్ర్యరేఖకు ఎగువన్ను కుటుంబాల వారికి గోధుమలు</u> : ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోలు మించకుండా

7. <u>లెవీ పంచార</u> : దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాల వారికి, ఏ.ఏ.వై. కుటుటంబాల వారికి నెలకు ఒక కిలో చొప్పున.

8. <u>కిరోసిన్ ఆయిల్</u>

యల్.పి.జి.గ్యాస్ కనెక్షన్ లేని బి.పి.యల్./ఏ.ఏ.వై./అన్నపూర్ణ కార్డుదారులకు ఈ క్రింది విధంగా ప్రతినెల కిరోసిన్ ఆయిల్ పొందుటకు అర్హులు

| | | |
|---|---|---|
| 1) మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో | – | 10 లీటర్లు |
| 2) మునిసిపాలిటీ పరిధిలో | – | 6 లీటర్లు |
| 3) మండల హెడ్ క్వాటర్సులో | – | 5 లీటర్లు |

4) గ్రామీణ ప్రాంతాలలో - 3 లీటర్లు

5) అన్ని ప్రాంతాలనందలి 'దీపం' లబ్ధిదారులకు - 2 లీటర్లు

**ఇతర సంక్షేమ పథకాలు**

1) రెసిడెన్షియల్ పాఠశాలలు / ప్రభుత్వ శాఖల ద్వారా నిర్వహించబడుచున్న సంక్షేమ సంస్థలు

10వ తరగతి వరకు చదువుచున్న బోర్డరునకు నెలకు 15 కిలోల చొప్పున

10వ తరగతి పైన చదువుచున్న బోర్డరునకు నెలకు 18 కిలోల చొప్పున

జాతీయ బాల కార్మికుల ప్రాజెక్టు (యన్.సి.యల్.పి.) / రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సులు / రెసిడెన్షియల్ కాని బ్రిడ్జి కోర్సులు

ఈ సంస్థలలో చదువుకుంటున్న వారికి నెలకు ఒక్కొక్కరికి 15 కిలోలు

ప్రభుత్వేతర సంస్థలు (యన్.జి.ఓ.లు)

వృద్ధాశ్రమాలు, అనాధలు, వీధి పిల్లల కొరకు యస్.సి./యస్.టి. విద్యార్థుల కొరకు హెచ్.ఐ.వి. కుష్టువ్యాధి, క్షయ మొదలగు వ్యాధులు సంభవించిన వారికొరకు నిర్వహిస్తున్న పాఠశాలలు, వసతి గృహాలు మరియు హోమ్స్‌లో ఉంటున్న వారికి నెలకు ఒక్కొక్కరికి 15 కిలోల చొప్పున

4. గోధుమతో కూడిన పౌష్టికాహార పథకము

స్త్రీ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారు నిర్వహిస్తున్న ఐ.సి.డి.యస్. మరియు అంగన్‌వాడీ సెంటర్‌లకు బి.పి.యల్. రేట్ల ప్రకారం బియ్యం సరఫరా జరుగుచున్నది.

5. <u>కిశోర బాలికలకు పౌష్టికాహార పథకము</u>

స్త్రీ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖవారు ఆదిలాబాద్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాలలో నిర్వహిస్తున్న కిశోరబాలికల పౌష్టికాహార పథకానికి గుర్తించిన లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ

6. <u>ఆహార ధాన్యాల బ్యాంకులు (గ్రెయిన్ బ్యాంకులు)</u>

తీరప్రాంతములో ఉన్న మత్స్యకారుల గ్రామాలు, ఐ.టి.డి.ఏ. ప్రాంతాలలో ఉన్న గిరిజన గ్రామాలు, చెంచు గ్రామాలు, యానాది గ్రామాలు మరియు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు మరియు మహబూబ్‌నగర్ జిల్లాలనందలి సబ్‌ప్లాను ప్రాంతాల గ్రామాలలో ఆహారధాన్యాల బ్యాంకులను ఏర్పాటుచేయుటకు కేంద్రప్రభుత్వము ఆదేశాలు ఇచ్చారు.

ఈ పథకము ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 2 క్వింటాలు ఆహార ధాన్యాలు అందుతాయి.

**<u>మధ్యాహ్న భోజన పథకము</u>**

మధ్యాహ్న భోజన పథకము 02-01-2003 సంవత్సరము నుండి మన రాష్ట్రంలో అమలులో ఉన్నది. ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకొనే విద్యార్థినీ, విద్యార్థులకు వండిన ఆహారాన్ని మధ్యాహ్నము సరఫరా చేసే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలుచేస్తున్నారు .

**అవకాశాలు**

ప్రభుత్వ స్థానిక సంస్థల నిర్వహణలో మరియు ప్రభుత్వ సహాయంతో నడపబడుచున్న ప్రైవేటు సంస్థలతో నిర్వహిచబడుచున్న ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్ధులందరకు పథకము వర్తిస్తుంది.

**ఖర్చు**

విద్యాసంవత్సరములో 220 రోజులు మించకుండా పాఠశాల పనిచేసే అన్ని రోజులలోను ఈ పథకము నిర్వహణకు ఖర్చు భరించబడును. ప్రతిరోజు ప్రతి విద్యార్థికి రూ. 1.25/- చొప్పున ఖర్చు భరించబడుతుంది. నిధులను పథకాన్ని అమలు చేసే సంస్థకు విడుదల చేయబడుతుంది.

పథకాన్ని అమలుచేసే సంస్థలు ఇవ్వబడిన నిధులనుండి బియ్యం/గోధుమలు మినహా ఇతర సరుకులు మొదలగు వాటికి ఖర్చుచేయాలి. తెలియజేసిన కేలరీల శక్తి మరియు ప్రొటీన్లు కలిగిన పదార్ధాలను వండి వేడి వేడిగా అందించాలి.

**మెనూ**

వారంలో ఏ ఏ రోజు ఏమి వండించి విద్యార్ధులకు వడ్డించాలో జిల్లా అన్ని ప్రాంతాలకు లేదా ప్రాతాల వారీ జిల్లా కలెక్టరుగారు 'మెనూ' నిర్ణయిస్తారు.

**పథకాన్ని అమలుచేయువారు**

తహశీల్దారు ద్వారా గుర్తించబడిన డ్వాక్రా/స్వయం సహాయక సంఘాలు/దేవాలయాలు, చక్కని గుర్తింపు సేవాభావము కలిగిన యన్.జి.ఓ.లు, ధార్మిక సంస్థలు, పిల్లల తల్లిదండ్రుల బృందాలు పథకాన్ని అమలు చేయవచ్చు. పథకాన్ని అమలు చేయువారిని గుర్తించేటప్పుడు ప్రాధాన్యత క్రమంలో ఎంపికచేయాలి.

## 14. మండల పరిషత్ నిర్వహణలో - యం.పి.టి.సి సభ్యులు

## చేయదగిన/చేయకూడని విధులు (DOs & DON'Ts)

<u>చేయదగినవి</u>

1. <u>మండల పరిషత్ సమావేశాలలో</u>

- తప్పనిసరిగా ప్రతినెల మండల పరిషత్ సమావేశము జరుగునట్లు చూడాలి.
- ప్రతి సమావేశానికి తప్పక హాజరు కావాలి.
- అజండా అంశాలను కూలంకషంగా తెలుసుకొని తగిన సమాచారాన్ని సేకరించుకొని పూర్తి అవగాహనతో సమావేశంలో పాల్గొనాలి.
- సమావేశములో జరుగు అన్ని చర్చలలో చురుకుగా పాల్గొనాలి. తోటి సభ్యుల సహకారముతో మండల సమస్యలకు పరిష్కారాలు, ప్రజల అవసరాలు తీర్చడానికి చర్యలు తీసుకోవాలి.
- సమావేశములో మండల పరిషత్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారుల పనితీరు, అమలు చేయు కార్యక్రమాలు, లక్షసాధితాలు, నిధుల వినియోగం సమీక్షించవచ్చు.
- ప్రజల సమస్యలు, అవసరాలు సమావేశంలో చర్చించి నిర్ణయాలు చేయడానికి సమావేశానికి <u>8 రోజులు</u> ముందుగా తీర్మానాల ప్రతిపాదనలు మండల పరిషత్‌కు పంపాలి.
- మండల పరిషత్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల కార్యక్రమాలు, పథకాల అమలు పరిపాలన నిర్వహణ విషయాలలో జవాబుదారీతనాన్ని తీసుకు రావడానికి సమావేశము నిర్వహించడానికి 15 రోజులు మందుగా

ప్రశ్నలను నోటీసు ద్వారా మండల పరిషత్‌నకు పంపి సమావేశాలలో చర్చించవచ్చు.

- వాల్టాచట్టం 2005 అమలు సమీక్షించి త్రాగునీరు కొరత ఏర్పడిన గ్రామాలవద్ద ప్రైవేటు బావులు, బోరు వావులను మండల అథారిటీ ఆధీనంలోనికి తీసుకొని నీటి కొరత ఉన్న గ్రామాలకు మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలి.
- ముందుగా యం.పి.డి.ఓకు నోటీసు ఇచ్చి మండల పరిషత్ రికార్డులకు పరిశీలించవచ్చు.

2 ప్రత్యేక సమావేశం ఏర్పాటు

- ఒక ప్రత్యేక విషయాన్ని చర్చించాలని భావించినప్పుడు 1/3 వంతు సభ్యుల సహకారంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించవచ్చు.

3. ఆదాయ, వ్యయాల నిర్వహణలో

- ప్రతి సంవత్సరము మండల పరిషత్ ఆదాయాలు దృష్టిలో ఉంచుకొని ఏ ఏ కార్యక్రమాలు ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చో నిర్ణయాలు చేయడము. సంవత్సర బడ్జెట్‌ను ఆమోదించడము చేయాలి.
- ప్రతి మూడు నెలలకొకసారి యం.పి.డి.ఓ మండల పరిషత్ సమావేశములో సమర్పించే ఆర్థిక పరిస్థితి స్టేటుమెంటు పరిశీలించి మండల పరిషత్ ఆదాయ, వ్యయాలను తెసులుకొని వ్యయాల విషయాలలో నిర్ణయాలు చేయవచ్చు.
- ప్రతి సంవత్సరము మండల పరిషత్ ఆడిట్ రిపోర్టు పరిశీలించి మండల పరిషత్ పరిపాలన, కార్యక్రమాల అమలులో జరిగిన లోపాలు గ్రహించి అట్టిలోపాలు తిరిగి జరగకుండా చర్యలు తీసుకోవాలి.

- షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మహిళా, శిశు సంక్షేమము నిధుల వినియోగంలో సంవత్సర ఆరంభములో కార్యాచరణ ప్రణాళిక తయారు చేయించాలి. సర్వసభ్య సమావేశంలో ఆమోదించి అమలు చేయాలి.
- మండల పరిషత్ ఆదాయాలను దృష్టిలో ఉంచుకొని చేయవలసిన పనులు, ఇతర ఖర్చులు సంవత్సర ప్రారంభములో ప్రణాళిక తయారు చేసుకొని, ప్రాధాన్యతలు ఏర్పరుచుకొని ప్రణాళిక బద్ధంగా ఖర్చు చేయాలి.

**4. <u>వివిధ కమిటీలలో సభ్యుడుగా</u>**

- పంచాయితీ కార్యాచరణ కమిటీలో సభ్యుడుగా గ్రాపంచాయితీ కార్యక్రమాలలో పాల్గొనాలి.
- మండల నీటి వినియోగ కమిటీయందు సభ్యుని హోదాలో నీటి పరిరక్షణకు నిర్ణయాలు చేయడములో భాగస్వామ్యం వహించాలి.
- గ్రామ పంచాయితీ సమావేశాలలో శాశ్వత ఆహ్వానితుని హోదాలో పాల్గొని గ్రామ సమస్యలను, అవసరాలను తీర్చడములో తోడ్పడవచ్చు.

**5. <u>అభివృద్ధి కార్యక్రమాలలో</u>**

- మండల పరిషత్‌లో జరుచుగుచున్న కార్యక్రమాలు పరిశీలించి అమలులో అక్రమాలు, దుబారా సంబంధిత చర్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి అట్టి అక్రమాలు అరికట్టవచ్చు.
- వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేయుచున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించవచ్చు. సంబంధింత అధికారులతో సమీక్షించవచ్చు.
- పేద ప్రజలకు ఉద్దేశించిన పథకాలు వారికి చేరుతున్నదీ లేనిదీ, పథకాల

నిర్వహణలనో లబ్ధిదారుల ఇబ్బందులు స్వయంగా గ్రామ స్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖ సిబ్బంది దృష్టికి తీసుకొనిపోవచ్చు. సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలి. సమస్యలను మండల పరిషత్ సమావేశాలలో చర్చించాలి.

6. **మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షుని ఎన్నికలలో మరియు అవిశ్వాసాన్ని ప్రకటించడములో**

మండల పరిషత్ అధ్యక్షుని, ఉపాధ్యక్షుని ఎన్నుకోవచ్చు. అలాగే మండల పరిషత్ అధ్యక్షుడు/ఉపాధ్యక్షుడు సభ విశ్వాసం కోల్పోయినాడని భావించిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు.

## చేయకూడనివి

1. **సమావేశాలలో**

- సమావేశాలకు భర్తలు వారి భార్యల తరపున హాజరు కారాదు
- వరుసగా నిర్వహించిన మూడు సాధారణ సమావేశాలకు హాజరు కాకుండా ఉండరాదు. అలా గైరు హాజరయితే సభ్యత్వము కోల్పోవలసి వస్తుంది.
- కోరం లేకుండా మండల పరిషత్ సమావేశము నిర్వహించరాదు. అలాగే సభ కొనసాగించరాదు.
- సభలో సభా మర్యాద పాటించకుండా ప్రవర్తించరాదు.
- సమావేశాలలో క్రమశిక్షణతో మెలగాలి. క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సస్పెషన్‌కు గురికావలసి వస్తుంది.
- మండల పరిషత్ పరిధిలో లేని విషయాలపై తీర్మానాలు చేయరాదు.

## వ్యయాల నిర్వహణలో

- షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మహిళా శిశు సంక్షేమానికి కేటాయించిన నిధులను వేరే కార్యక్రమాలకు మళ్ళించడానికి అంగీకరించరాదు.
- యస్.జి.ఆర్.వై పథకము నిధుల నుండి 22.5% శాతం నిధులు షె.కు, షె.తె కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మినహా వేరే కార్యక్రమాలకు ఖర్చు చేయడానికి ఆమోదం తెలుపరాదు.
- టెండర్లు ప్రకటనలకు మాత్రమే ప్రకటనల ఖర్చు చేయాలి. వేరే ప్రకటలకు ఖర్చు చేయడం అనుమతించరాదు.
- ఫర్నీచరు కలెక్టరు అనుమతి లేకుండా రూ. 25,000/- మించి కొనుగోలు చేయరాదు. నియమాలకు విరుద్ధంగా చేయు కొనుగోళ్ళకు తీర్మానాలు చేయరాదు.
- స్టేషనరీ, ఇతర వస్తువులు లోకల్ రేట్లకు మించి కొనుగోలు చేయరాదు. టెండర్లు ద్వారా లేదా కొటేషన్ల ద్వారా కొనుగోళ్లు కూడా లోకల్ రేట్లు మించి ఉండరాదు. అట్టినియమాల విరుద్ధ కొనుగోళ్లునకు సభ ఆమోదం తెలుపరాదు.
- కంట్రాక్టర్లకు పనుల నిర్వహణకు ఎలాంటి అడ్వాన్సులు చెల్లించరాదు. అలాంటి చెల్లింపులకు ఆమోదం తెలుపరాదు.
- మండల పరిషత్ అద్దెకు తీసుకున్న వాహన సదుపాయాన్ని దుర్వినియోగపర్చరాదు.